---

కలిదో నిజమిదో తెలియదే మరి ఎలా

పల్లవి: జారే జారే చిన్ని గుండె చేయి జారెనే అలా

అరెరే అరెరే నన్ను వదిలి పరుగు తీసెనే ఇలా

పదమని నీ వైపు తరుముతోంది నన్నిలా

నా మాట వినదు మనసు ఏంటిలా

కుదురుగా కాసేపు ఉండనీదు లే ఇలా పదే పదే ఇదే నీ వల్లేనే ||పల్లవి||

జోరే పెంచావే గుండెలయలోన నువ్వే ఇలా దారే మార్చావే ఏదో మాయే చేసేలా

వాలు కనులలోన దాచేసినావా ఆ నింగిలోన లేదు నీలం

హాయిలోయలోన తోసేసినావా ఇదేలే నీ ఇంద్రజాలం ||పల్లవి||

నాపై వర్ణాల పూలజల్లులేవో కురిసేనులే నేనే నీ నవ్వు తలచుకున్న వేళలో

చల్లగాలిలాగా నీ ఊసులెన్నో మెల్లిగానే నన్ను గిల్లిపోయే

నీలి మబ్బులాగా నా ఆశలేవో పై పైన నింగిలోన తేలె ||పల్లవి||

పదమని నీ వైపు తరుముతుంది నన్నిలా నా మాట వినదు

మనసు ఏంటిలా కుదురుగా కాసేపు వుండనీదు లే ఇలా

పదే పదే ఇదే నీ వల్లనే ||పల్లవి||

www.telugulyrics.org



Contributed By: tejasri sri